క్లుప్తంగా

వైఎన్ బీఈడీ కళాశాల క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నరసాపురం: వైఎన్ కళాశాలలోని అనుబంధ బీఈడీ కళాశాలకు సంబంధించి నూతన సంవత్సర క్యాలెండర్‌ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ పిట్టా శాంతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ చినిమిల్లి మాట్లాడుతూ బీఈడీ కళాశాలలో ఏడాది పొడవునా జరిగే కార్యక్రమాల వివరాలు పొందుపరుస్తూ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా క్యాలెండర్ రూపొందించామని చెప్పారు. క్యాలెండర్ ద్వారా విద్యార్థులు ప్రణాళిక తయారు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కళాశాల కరస్పాండెంట్ కానూరి స్వామినాయుడు, ట్రెజరర్ పోలిశెట్టి రఘురామ్ తదిరులు పాల్గొన్నారు.

కాపునాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా శ్రీనివాస తాతాజీ

మొగల్తూరు: కాపునాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మండలంలోని కొత్తోట గ్రామానికి చెందిన సత్తినేని శ్రీనివాస తాతాజి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు గల్లా సుబ్రమణ్యం నుండి నియామక పత్రం అందుకున్నట్లు ఆయన మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో తాను అందించిన సేవలకు గుర్తింపుగా ఈ పదవిలో తనను నియమించారని కాపు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

అగ్ని ప్రమాదంలో గోశాల దగ్ధం



పేరుపాలెంలో అగ్నికి ఆహుతవుతున్న గోశాల

మొగల్తూరు: పేరుపాలెం సౌత్‌కు చెందిన వెంకట రమణాచార్యులకు చెందిన గోశాల సోమవారం అర్ధరాత్రి మంటలు అంటుకుని అగ్నికి ఆహుతైంది. ఆవులకు దోమల కుట్టకుండా పొగ మంట వేయడంతో చుట్టూకట్టిన దోమ తెర అంటుకుని మంటలు వ్యాపించడంతో గోశాలలో ఉన్న రెండు ఆవులు, రెండు దూడలు మంటల్లో కాలి బూడిదయ్యాయి. గోశాల దగ్ధం కారణంగా సుమారు రూ2లక్షలు నష్టం వాటిల్లి ఉంటుందని బాధితుడు రమణాచార్యులు తెలిపారు.,

ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్



జడ్జి ఉషా లక్ష్మీకుమారి

పాలకొల్లు సెంట్రల్: అందరికీ సమన్యాయం అందాలనే ఉద్దేశంతో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు స్థాపించిన జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి న్యాయ సేవాధికార సంస్థలు ద్వారా అందరికీ చట్టాలపై అవగాహన కల్పించే విధంగా న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.ఉషా లక్ష్మీకుమారి తెలిపారు. మంగళవారం కోర్టు ఆవరణలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 11న కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన సివిల్ మరియు క్రిమినల్, మనోవర్తి, చెక్ బౌన్స్, ఫైనాన్స్, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ బాకాయిలు ఇలా అన్ని రకాల కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీచేసుకునే కక్షిదారులు కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవా సంస్థను సంప్రదించాలని కోరారు.

విస్తృతంగా ఫ్యామిలీ డాక్టర్ సేవలు



డాక్టర్లను అభినందిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): ఫ్యామిలీ డాక్టర్ సేవలను గ్రామాలలో విస్తృతంగా అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కోరారు. భీమవరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు గ్రామస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అత్యుత్తమంగా నిర్వహించిన డాక్టర్లను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం అభినందించారు. డిసెంబర్ నెలలో పశ్చిమగోదావరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన ఐదు మంది డాక్టర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. పెదకాపవరం, ఇరగవరం, ఆలమూరు, ఉండి, పెనుమంట్రలలో పనిచేస్తున్న డాక్టరు ఎస్.కె సద్దాం హుస్సేన్, మౌనిక, ప్రదీప్ కుమార్, ధర్మ తేజ, వై.అనూష ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ డి.మహేశ్వరరావు, అడిషనల్ డీఎంఅండ్ హెచ్‌ఓ భాను నాయక్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పింఛన్ల పండుగ

పెనుగొండ: ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా అర్హులైన ప్రతీ అవ్వాతాతలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక భద్రత కల్పిస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం పెనుగొండ ఎంపీడీఓ కార్యాలయం వద్ద కొత్త పింఛన్లు పంపిణీ చేశారు.కొత్త పింఛన్లుతో పాటు, పెంచిన పింఛన్ లబ్ధితో అవ్వాతాతల కళ్లల్లో ఆనందం కనపడుతుందన్నారు. నియోజకవర్గంలో 1337 కొత్త పింఛన్లు మంజూరు కావడంతో మొత్తం 33,774 పింఛన్లు లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. కేవలం నియోజకవర్గంలోనే రూ.9.13 కోట్లు పింఛన్లుకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అవ్వాతాతలు అందరూ సీఎం జగన్‌కు అండగా నిలవాలనికోరారు. జాయింట్ కలెక్టరు జేవీ మురళీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అన్నీ గడప చెంతకే చేరుస్తూ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమాన్ని, పాలనను చేరువ చేసిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన, వైస్ ఎంపీపీలు పాలపర్తి సుబ్రహ్మణ్యం, తోలేటి శ్రీను, పెనుగొండ ఉప సర్పంచ్ ఆకిశెట్టి వరలక్ష్మీ పాల్గొన్నారు.



పెనుగొండ కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ అన్నారు. మంగళవారం స్థానిక 15వ వార్డులో సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి పెరిగిన, నూతన పింఛన్లను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ పింఛన్ లబ్ధిదారులు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. గతంలో పింఛన్ల కోసం పడిగాపులు కాయాల్సి వచ్చేదని ఇలా నేరుగా ఇంటి వద్దే పింఛన్లు అందుకుంటామని కలలో కూడా ఊహించలేదని అంటున్నారన్నారు. నూతన పింఛన్ లబ్ధిదారులు సచివాలయంలో ఒక దరఖాస్తు చేసుకుంటే నెల తిరిగకుండా వలంటీర్ ఇంటికి వచ్చి మీకు పింఛన్ మంజూరైందని చెప్పడంతో చాలా సంతోషం అనిపించిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యాలయాలు, నాయకులు, అధికారులు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఇంత ఈజీగా పథకాలు నేరుగా ఇంటికే చేరుతుండడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కొత్త పింఛన్ రావాలంటే పింఛన్ తీసుకుంటున్న వాళ్లు ఎవరైనా చనిపోతే అప్పుడు కొత్త పేర్లు యాడ్ చేసేవారన్నారు. అదీ కూడా స్థానిక జన్మభూమి కమిటీ సభ్యుల సిఫార్సులు, మామూళ్లతోనే పథకాలు అందేవని ప్రజలు నేడు చర్చించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చెన్ను విజయ్, పాలపర్తి కృపానాథ్, పెచ్చెట్టి కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

- ఇంటింటికీ వెళ్లి అందిస్తున్న వలంటీర్లు, నాయకులు



పాలకొల్లులో పెరిగిన, నూతన ఫింఛన్లు అందజేస్తున్న తాతాజీ, నాయకులు



మొగల్తూరులో పింఛన్ అందిస్తున్న నాయకులు

మొగల్తూరులో..

మొగల్తూరు: నూతనంగా మంజూరైన పింఛన్‌లు మండలంలోని ప్రతీ గ్రామంలోను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వలంటీర్లతో కలిసి పంపిణీ చేస్తున్నారు. ప్రతీ నెలా ఇస్తున్న పింఛన్ మొత్తాన్ని రూ.2500 నుంచి రూ.2750 పెంచడంతో కొత్తగా మండలంలో 256 పింఛన్‌లు మంజూరయ్యాయి. మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు మొగల్తూరు కోట ప్రాంతంలో కొత్తగా మంజూరైన పింఛన్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, పార్టీ నాయకులు పడవల సత్యనారాయణ, సంకు రాము, కుక్కల కృష్ణ మోహన్, యర్ర మిల్లి గణపతి, సూదాబత్తుల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు పీచుపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

నరసాపురం: పట్టణంలోని 15వ వార్డు పీచుపాలెంలో మధ్యాహ్నం 3 గంటలు నుంచి ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీనివాస్ మంగళవారం విలేకరులకు చెప్పారు. అంతకు ముందు మధ్యాహ్నం 2 గంటలు నుంచి పలు వార్డుల్లో సీసీ రహదారులు, డ్రెయిన్స్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేస్తారని వివరించారు.

విద్యార్థినిని లైంగికంగా వేధించిన ట్రైనర్‌పై కేసు నమోదు

నరసాపురం రూరల్: ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిపట్ల అసభ్యంగా ప్రవర్తించి వేధింపులకు గురిచేసిన కంప్యూటర్ ట్రైనర్‌కు దేహశుద్ధి చేశారు. నరసాపురం పట్టణంలో మంగళవారం జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన కర్వ్ కంపెనీకి చెందిన ట్రైనర్ హరి ప్రసాద్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అర్థమెటిక్ రీజన్స్‌పై శిక్షణను ఇస్తుంటాడు. ఈ నేపథ్యంలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిని తన లైంగిక వేధింపులకు గురి చేశాడు. ఈ విషయాన్ని విద్యార్థిని కుటుంబ సభ్యులకు తెలియడంతో వారి బంధువులు హరి ప్రసాద్‌కు దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. సదరు వ్యక్తి చిత్తూరు జిల్లాకు చెందని వాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పదో తరగతి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



మేడపాడు హైస్కూల్లో మోడల్ టెస్ట్ పేపర్ బుక్‌లెట్‌లతో విద్యార్థులు

యలమంచిలి: పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు తీర్చిదిద్దడంలో యూటీఎఫ్ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని మేడపాడు సర్పంచ్ గంటా శాంతకుమారి అన్నారు. మేడపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యూటీఎఫ్ రూపొందించిన ప్రశ్న-జవాబు పత్రాల మోడల్ టెస్ట్ పేపర్ బుక్‌లెట్‌ను పాఠశాల ఉపాధ్యాయులు స్పాన్సర్ చేశారు. వాటిని మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ యూటీఎఫ్ రూపొందించిన ఈ బుక్‌లెట్‌ను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యురాలు దేగల సూర్యప్రభ, పీఎంసీ చైర్మన్ ముద్దల గోపాలకృష్ణ, హెచ్‌ఎం మంచెం వెంకటేశ్వరరావు దాతలు పంతం రామ్మూర్తినాయుడు, ఉండపల్లి బంగారుబాబు, సానబోయిన వెంకట శ్రీనివాస్, పిండి రామచంద్రరావు పాల్గొన్నారు.

విద్య, వైద్యరంగాలకు ప్రాధాన్యం



ఆగర్తిపాలెం ప్రభుత్వ ఎయిడెడ్ స్కూల్ విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న వైస్ ఎంపీపీ పడవల సునీల్‌బాబు

పాలకొల్లు అర్బన్: విద్య, వైద్యరంగాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయిస్తున్నారని వైస్‌ఎంపీపీ పడవల సునీల్‌బాబు అన్నారు. పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో సుమారు రూ.30 వేలు విలువైన ట్యాబ్‌లను విద్యార్థులకు అందజేశామన్నారు. విద్యార్థులు వీటిని సక్రమంగా మూడు సంవత్సరాలు పాటు వినియోగించుకుని సాంకేతిక విద్యలోని మెళకువలను నేర్చుకోవాలని కోరారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యండాపు రాజన్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలను జిల్లా పరిషత్‌లో విలీనం చేసి నాడు-నేడులో అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, స్కూల్ సిబ్బంది మాండ్రు రాజు, మండెల కిరణ్, కడలి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

ఏఎస్ఎన్ఎం కళాశాలలో ఎంఎస్సీ అడ్మిషన్లు ప్రారంభం

పాలకొల్లు సెంట్రల్: అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంఎస్సీ స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజ రాజేశ్వరి మంగళవారం విలేకరులు తెలిపారు. 2022 -2023 సంవత్సరానికి గానూ ఎంఎస్సీ బోటనీ, ఆక్వాకల్చర్, ఎంకామ్‌లో జాయినయ్యే విద్యార్థుల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. జనవరి 5 లోపు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన

పెనుగొండ: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి పనుల్లో అవినీతికి తావులేని పారదర్శక పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. మంగళవారం ఆచంట మండలం కొడమంచిలిలోగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లబ్ధిదారులకు అందిన సంక్షేమాన్ని వివరించారు. గతంలో జన్మభూమి కమిటీల కనుసన్నల్లోనే సంక్షేమ పథకాల అమలు ఉండేదన్నారు. సీఎం జగన్ పాలనలో ఎటువంటి అవినీతి లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాల లబ్ధి నేరుగా ఖాతాల్లో జమచేస్తున్నారన్నారు. అదేవిధంగా వలంటీర్ల నియామకం, సచివాలయ పోస్టుల భర్తీలోనూ ఎక్కడా అవినీతి లేకుండా ఎంపిక చేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నిన్నమొన్నటి వరకూ సంక్షేమ పథకాలపై విమర్శలు చేసిన చంద్రబాబు, దత్తపుత్రుడి మాట మార్చి సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమాన్ని అమలు చేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా చంద్రబాబు మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. సీఎం జగన్ పేద ప్రజల గుండేల్లో కొలువై ఉన్నారన్నారు. ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకర ఇందిర, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ బాలనాగు నరేష్, ఎంపీటీసీ సభ్యురాలు చిలుకూరి నాగ దుర్గా భవానీ, పుచ్చకాయల నాగార్జున, బొక్కా మల్లేశ్వరరావు, బొదతా సుబ్బారావు, సాక సురేష్, కొండేటి సురేష్, పోలిశెట్టి వనమరాజు, బొరుసు రాంబాబు, చింతపర్తి హరికృష్ణ, జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, బొక్కా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకూ మన ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ సీఐ శ్రీనివాస్ కుమార్

పాలకొల్లు సెంట్రల్: సంక్రాంతి సందర్భంగా ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని రూరల్ సీఐ కె. శ్రీనివాస కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని వీఆర్‌ఓల సమావేశ మందిరంలో తహసీల్దార్ జి.మమ్మి అధ్యక్షతన జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ పండుగ పేరు చెప్పి ఇష్టానుసారంగా కోడి పందేల బరులు వేసి పందేలు నిర్వహిస్తే వారిపై కేసులు పెడతామని హెచ్చరించారు.

యజుర్వేదంతో యాగాలపై అవగాహన



జుత్తిగలో వేదపండితుల సభలో ప్రసంగిస్తున్న టీటీడీ సూపర్‌వైజర్లు

పెనుమంట్ర: జుత్తిగలో శ్రీఉమావాసుకి రవిసోమేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో వేదపండితుల సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ, గుంటూరు, ప్రకాశం జిల్లాల టీటీడీ సూపర్ వైజర్ గుళ్లపల్లి చిన ఆంజనేయ ఘనాపాఠి మాట్లాడుతూ యజుర్వేదం అంటే యాగాలు ఎలా చేయాలో చెప్పేది అన్నారు. యాగము, దానము ఎలా ఆచరించాలో, ఋత్వికులు చెప్పే మంత్రాలు యజుర్వేదంలో ఉన్నాయన్నారు. కృష్ణా జిల్లా టీటీడీ సూపర్‌వైజర్ గుళ్లపల్లి శివశర్మశాస్త్రి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, నాగరికత, ఆధ్యాత్మిక వికాసానికి మూలం వేదమన్నారు. తపస్సంపన్నులైన మన మహర్షులు యోగ దృష్టితో వేదమూలాలను దర్శించి లోక కల్యాణకాంక్షతో వేద సంపదను జాతికి అందించారన్నారు. కార్యక్రమంలో టీటీడీ వేదపండితులు సూర్యసుబ్రహ్మణ్య అవధాని, పీసపాటి పాలశంకర్‌వరప్రసాద సోమయాజులు, బదరీనారాయణ ఘనాపాఠీ, రేమళ్ల రామసోమయాజులు, భమిడి రామకృష్ణ అవధానులు, వేమూరి ఫణీంద్రశర్మ పాల్గొన్నారు.

లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోవాలి

పాలకొల్లు అర్బన్: జగనన్న లేఅవుట్‌లలో గృహ నిర్మాణాలు నిర్మించుకోవడానికి లబ్ధిదారులు ముందుకు రావాలని సచివాలయ కార్యదర్శి కోట బులిరాజు కోరారు. పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం జగనన్న లేవుట్‌లో మంగళవారం ఆరుగురు లబ్ధిదారులు గృహ నిర్మాణాలు నిర్మించుకోవడానికి ముందుకు రావడంతో వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం గృహ నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చారు. సర్పంచ్ గూడూరి శేషవేణి, గూడూరి వెంకట ప్రసాద్, హౌసింగ్ వర్కు ఇన్‌స్పెక్టర్ కందులపాటి చలపతిరావు, పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

మొగల్తూరు: తీయ బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో స్థానిక పీడీఆర్ కాంప్లెక్స్‌లో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుక్కల సత్యనారాయణ, కండిబోయిన సుబ్రమణ్యం, పెంకే చంటి, పెంకే జగన్ మోహన్‌రావు,జక్కంశెట్టి రాంబాబు, కుక్కల సోమేశ్వరరావు, రాయుడు కృష్ణారావు, మోటుపల్లి ముత్యాలరావు, రామనాథ బుజ్జి తదితరులు పాల్గొన్నారు. మొగల్తూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పడవల మేరీ సావిత్రి బాయి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ బోణం నర్సింహారావు పాల్గొన్నారు. అలాగే ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మ ఉన్నత పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను పూలే అంబేడ్కర్ ఆశయ సాధన రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కట్టా వేణుగోపాల కృష్ణ, సహచర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బాలనాగమణి, బాల కుమారి, చింతపల్లి కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: సావిత్రిబాయి పూలే జయంతి పెనుమంట్ర సత్యవరం ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు కె.రత్నమాణిక్యం, జి.బాలదుర్గలు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు సీహెచ్ వెంకటనరేంద్ర, జె.శ్రీనివాస రావు, కె.రాంబాబు, ఎస్.రామకృష్ణ, సీహెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: సావిత్రిబాయి పూలే జయంతిని మంగళవారం యలమంచిలి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన యూటీఎఫ్ మండల మహిళ ఉపాధ్యక్షురాలు సరెళ్ల లక్ష్మీ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే కేవలం ఉపాధ్యాయ వృత్తికే పరిమితం కాకుండా 52 పాఠశాలను స్థాపించి అణగారిన కులాల మహిళలను చైతన్యపరచి చదువులో ముందుకు తీసుకువచ్చిన ఘనత పూలేదన్నారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 40 మంది మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు సరిపల్లి జయప్రభ, మేడిది సుభద్ర, అద్దంకి రాణి, కోరాడ సుజాత, బి శైలజ, గొర్రెల మాధవి, పేరాబత్తుల రాజేశ్వరి, గుమ్మలూరు భ్రమరాంబ, కప్పల కమల కుమారి పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని లయన్స్ ఫెమినా క్లబ్ అధ్యక్షురాలు వసంత లక్ష్మి తెలిపారు. మంగళవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్, ఉపాధ్యాయులు చంద్రకళ, శశికళ, భవానీదుర్గ, క్లబ్ సెక్రటరీలు రేపాక మీనామణి దీప్తి పాల్గొన్నారు.

పాలకొల్లు ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ ఆధ్వర్యంలో..

స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద పాలకొల్లు ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రిబాయ్ పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ చిత్రకారుడు ఉదయ్ లైవ్ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రాలను వేశారు. అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు రమణారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మొగల్తూరులో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



సత్యవరంలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



యలమంచిలిలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం



జీవీఎస్‌వీఆర్‌ఎం పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తునన దృశ్యం